క్లుప్తంగా

రేపు ప్రవేశ పరీక్ష

చిన్నమండెం : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో చేరు విద్యార్థులకు ఈ నెల 21వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీ చేశారని, వాటిని డౌన్‌లోడ్ చేసుకొని మోడల్ స్కూల్‌లో జరుగు ప్రవేశ పరీక్షలకు హాజరుకావాలని ఆయన సూచించారు.

సాగుతున్న మహాభారత యజ్ఞం


శ్రీ మహాభారతయజ్ఞ కార్యక్రమాన్ని తిలకిస్తున్న ప్రజలు

చిన్నమండెం : మండల పరిధిలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లెలో నిర్వహిస్తున్న పంచమ వేద మహాభారతం అంగరంగా వైభవంగా సాగుతోంది. ప్రముఖ భాగవతారిణి స్వర్ణలతచే శుక్రవారం పాండవ విద్యాభ్యాసము, లక్కాగృహ దహనం కథను కళ్లకు కట్టినట్లు ఆలపించారు.ఈ కార్యక్రమానికి సమీప ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాపు సంఘ నాయకులు చేరిక


యల్లాయపల్లె కాపు నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సాయికిషోర్ రెడ్డి

ఓబులవారిపల్లె: యల్లాయపల్లె పంచాయతీకి చెందిన కాపు సంఘం నాయకులు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు.ఈ మేరకు కొర్లకుంట క్యాంప్ కార్యాలయంలో 8 కుటుంబాల వారిని వత్తలూరు సాయికిషోర్ రెడ్డి కండువా వాసి ఆహ్వానించారు. యల్లాయపల్లె సర్పంచ్ జరుగునారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు పసుపులేటి సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో యల్లాయపల్లె గ్రామానికి చెందిన కాపుసంఘం నాయకులు కొట్టి సుబ్బరాయుడు , మరో ఎనిమిది కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలి పాపిరెడ్డి, ఎంపీటీసీలు పైడిగిరినాయుడు, దుర్గా ప్రసాద్, ఉప సర్పంచ్ ముక్కా రూపేష్ కుమార్ రెడ్డి, కొంచెం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓటుపై ప్రజలకు అవగాహన


మానవహారంగా ఏర్పడి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు, విద్యార్థులు

చిట్వేలి : ఓటు .. మన హక్కు అంటూ.. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ రంగారావు, ఎంఈఓ కోదండనాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కె కందులవారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఎంపీడీఓ, ఎంఈఓ ఆ గ్రామంలోని పురవీధులలో ఓటుపై అవగాహన కల్పించారు. మానవహారం నిర్వహించారు. ఎంఈఓ-2 ఈశ్వరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లడ్డు ప్రసాదాల తయారీ ప్రారంభం


లడ్డు ప్రసాదాల ప్యాకెట్లను తయారు చేస్తున్న సేవకులు

ఒంటిమిట్ట : శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 22న ఒంటిమిట్టలో జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం కల్యాణ వేదిక వద్ద ఉన్న వసతి గృహంలో శుక్రవారం శ్రీవారి సేవకులు లడ్డు ప్రసాదం ప్యాకెట్ల తయారీ ప్రారంభించారు. దాదాపు 300 మంది శ్రీవారి సేవకులతో దాదాపు 1లక్ష 50 వేల లడ్డు ప్రసాదాల ప్యాకెట్లను తయారీ చేస్తున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

లక్కిరెడ్డిపల్లి : అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా బయటపడాలో అనే విషయంపై మండలంలోని లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అగ్నిమాపక సిబ్బంది గురువారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు టౌన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అగ్నిమాపక ఇన్‌చార్జ్ అధికారి సుదర్శన్ రెడ్డి తన సిబ్బందితో పలు విన్యాసాలు ద్వారా ప్రమాదాలు సంభవిస్తే వాటి నుంచి ఎలా బయటపడాలో తెలియజేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే సంక్షేమం..అభివృద్ధి

- దేశానికి ఆంధ్రప్రదేశ్ దిక్సూచిగా నిలవాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలి
- వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆకేపాటి అమరనాథరెడ్డి


గొర్ల ముదివీడు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

నందలూరు (రాజంపేట): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు.. పేద ప్రజల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ముడిపడి ఉందని రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథ రెడ్డి, రాజ్యసభ సభ్యులు (ఎంపీ) మేడా రఘునాథ రెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలుత నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన మారమ్మ ఆలయంలో, వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో రజక వీధి, రెడ్డివారి వీధి, బ్రహ్మంగారి వీధి, జెండామాను వీధి, డీసీఎం రోడ్డులో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ఈ ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించి అమూల్యమైన ఓటును ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు భూమన శివశంకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, ఎంపీపీ అనుదీప్, ఉప సర్పంచ్ ఇబ్బూ, గొబ్బిళ్ల త్రినాథ్, గడికోట సుబ్బారెడ్డి, సానా సుధాకర్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, సిద్దవరం గోపిరెడ్డి, గంపా సుధాకర్, గుండు మల్లికార్జున రెడ్డి, గుండ గోపాల్ రెడ్డి, అరిగెల సామిత్రి, అరిగెల బ్రదర్స్ హరిబాబు, మణి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, మధురాజు, ఆనాల మధు యాదవ్, గుణ యాదవ్, చుక్కా వెంకటేశ్వర్లు, గీతాల నరసింహారెడ్డి, ఓర్సు శ్రీను, పెనుబాల నాగ సుబ్బయ్య, కాకి చంద్ర, మాబాషా, సామిశెట్టి ప్రభాకర్, అరిగె నాని, నవాబ్, అజీజ్, రాజంపేట నాయకులు పోలి మురళీ రెడ్డి, పాపినేని విశ్వనాథ రెడ్డి, బొల్లినేని రామ్మోహన్ నాయుడు, దాసరి పెంచలయ్య, నందలూరు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదలందరికీ న్యాయం

సిద్దవటం: పేదలందరికీ న్యాయం జరిగిందంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే నని, ఆయన్ను మరో సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తనయుడు ఆకేపాటి సాయి భరత్‌రెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని నేకనాపురం, మాధవరం1,2,3 వార్డులు, ఉప్పరపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళ్లి కరపత్రాలను అందిస్తూ రాజంపేట వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, సీనియర్ నాయకుడు సింగం క్రిష్టారెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, సేవాదళ్ కన్వీనర్ క్రిష్ణచైతన్య, పత్ర బీసీ మండల నాయకుడు వెంకటరమణ, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, శివయ్య, సర్పంచ్‌లు ఈశ్వర్‌రెడ్డి, చేపూరి ఓబయ్య, బాలాజి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చేసిన మేలు మరువం!

రాయచోటి టౌన్ : సీఎం జగన్న చేసిన మేలు మరవము...అందుకే వైఎస్సార్ సీపీకి అండగా నిలుస్తాం ..అలాగే రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి తోడుగా నిలుస్తామంటూ రాయచోటి రూరల్ పరిధిలోని గొర్లమొదివీడు, అరవవాండ్లపల్లె, ఏపిలంకపల్లె, వల్లూరువాండ్లపల్లె, కొత్తపల్లెకు చెందిన ప్రజలు అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా రాయచోటి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పల్లె పల్లె తిరుగుతూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి పేరుపేరునా పిలిచి వారితో మాట్లాడటంతో వారితో మమేకమయ్యారు. గుట్టకింద హరిజనవాడ, బాలిరెడ్డిగారిపల్లెలలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి గొర్లమొదివీడులో బసిరెడ్డి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు. దళిత మహిళలు కర్పూర హారతులు పట్టి గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.

ఎంపీ, ఎమ్మెల్యేను గెలిపించండి

ఓబులవారిపల్లె: రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని బీపీ రాచపల్లి పంచాయతీలో ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, సర్పంచ్ నరేంద్రవర్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు హేమనవర్మ, వైస్ ఎంపీపీ గూడూరు గౌరీ శంకర్ రాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, సర్పంచ్‌లు నరేంద్ర వర్మ, లౌడి గంగురాజు, జరుగునారాయణ రెడ్డి, పోలి పాపిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మోహన్ నాయుడు, కొమ్మూరు నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, దశరథ రామరాజు, జిల్లా వక్ఫోర్డ్ డైరెక్టర్ సుంకేసుల రఫీ, ఎంపీటీసీలు, వత్తలూరు రోహిణీ కుమార్ రెడ్డి, పైడి గిరినాయుడు, కో-ఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి

చిన్నమండెం: వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంతోనే మండల అభివృద్ధితో పాటు రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వండాడి గ్రామంలో సర్పంచ్ ముసల్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు రంగారెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులైన శ్రీకాంత్‌రెడ్డి, మిథున్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు భూషణ్‌రెడ్డి, రాజారెడ్డి, ధనుంజయరెడ్డి, రామమోహన్‌రెడ్డి, బాబురెడ్డి, ధనుష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, గఫార్, దర్బార్, రామాంజులు, భాస్కర్‌నాయక్, నెంబర్ రామాంజి పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకే ఓటు వేయండి

రాయచోటి అర్బన్ : ఫ్యాను గుర్తుకు ఓటువేయడం ద్వారా వైఎస్ఆర్‌సీపీని మరోమారు అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం ఆమె మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నేతలతో కలసి పట్టణంలోని 11,12 వార్డులలో ప్రచారం చేశారు. మదీనా మసీదువీధి, జబ్బార్‌వీధి, బలరామరాజువీధి, మస్తాన్ అంగడివీధి, దివ్యతేజస్కూల్‌వీధి, నాజ్‌హాల్‌వీధి, రెడ్డీస్‌కాలనీ, రాముని దేవాలయం వీధి, రెడ్డెయ్యరాజువీధి తదితర వీధులలో ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఆమె వెంట కౌన్సిలర్లు ఫర్హనా, లక్ష్మీదేవి, వైఎస్ఆర్‌సిపి నేతలు షబ్బీర్, మురికినాటి వెంకట్రామి రెడ్డి, బేపారి మహమ్మద్‌ఖాన్, రియాజ్ అహమ్మద్, జానం రవీంద్ర,అయ్య వారురెడ్డి, బసిరెడ్డి, మూసా కరీముల్లా, జాకీర్, సయ్యద్ ఫైజాన్,బాబాలతో పాటు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొరముట్లను గెలిపించాలని ప్రచారం

రైల్వేకోడూరు : ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులను రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి గ్రామాలలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గంగరాజు పోడు ఎస్టీకాలనీలో ముమ్మర ప్రచారం నిర్వహించి గడపగడపకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి వివరించారు. జెడ్పీటీసీ రత్నమ్మ, సర్పంచ్ రామక్రిష్ణయ్య, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

చిట్వేలి: సంక్షేమ సారథి, పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రజలను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం వెంకట్రాజుపల్లి, హరిజనవాడ, అరుంధతివాడలలో ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని వివరించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని, రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇచ్చి రెండోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు ఆశీర్వదించాలని కోరారు. మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఎమ్‌పీ మోహన్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, ఎంపిపి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కొల్లం గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

పుల్లంపేట : రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పుల్లంపేట మండల పరిధిలోని రామసముద్రం పంచాయతీ, కాపుపల్లి గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరగబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించాలని వారు ప్రజలను కోరారు. మండల కన్వీనర్ ముస్తాక్, జెడ్పీటీసీ గీతా రామనాథం, మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ హరినాథ్ రెడ్డి, రెడ్డిపల్లి సచివాలయ కన్వీనర్ రమణారెడ్డి, అనంతయ్యగారిపల్లి సర్పంచ్ ఉమా రెడ్డి, వత్తలూరు ఉప సర్పంచ్ ఎం శంకర్ రెడ్డి, తిప్పాయపల్లి మాజీ సర్పంచ్ కేశవరెడ్డి, దళవాయిపల్లి మాజీ సర్పంచ్ మల్లికార్జున రెడ్డి, రెడ్డిపల్లి సర్పంచ్ యల్లయ్య, గారాలమడుగు ఉపసర్పంచ్ సుబ్బయ్య, రంగంపల్లి సర్పంచ్ యానాదయ్య పాల్గొన్నారు.


చిట్వేలి: ఇంటింటి ప్రచారంలో సంక్షేమ పథకాలు గురించి మహిళలకు వివరిస్తున్న ఎమ్మెల్యే


ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు, కొల్లం గంగిరెడ్డి, తదితరులు


సిద్దవటం: నేకనాపురంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఆకేపాటి సాయి భరత్‌రెడ్డి


చిన్నమండెం వండాడి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాథ రెడ్డి


ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత


రైల్వేకోడూరు: ప్రచారంలో పాల్గొన్న సుకుమార్ రెడ్డి, ధ్వజారెడ్డి, నాయకులు


బీపీ రాచపల్లిలో పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఏపీ టీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, పార్టీ నాయకులు

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి


మాట్లాడుతున్న కమిషనర్ వాసుబాబు, జిల్లా ఆహారభద్రతా అధికారి శమీమ్‌బాషా

రాయచోటి అర్బన్ : మున్సిపల్ పరిధిలోని ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని మున్సిపల్ కమిషనర్ వాసుబాబు, జిల్లా ఆహార భద్రతా అధికారి డాక్టర్ శమీమ్ బాషా అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, ఆహారభద్రతా అధికారులు పట్టణంలోని వాటర్‌ప్లాంట్ నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌ఓ ప్లాంట్ల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆర్‌ఓ ప్లాంట్ల వద్ద పరిసరాల పరిశుభ్రత పాటించకపోతే చర్యలు తప్పవన్నారు. అధిక ధరలకు నీటిని విక్రయిస్తే సైతం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్లాంట్ల యజమానులు ప్రతినెలా తప్పనిసరిగా ప్రభుత్వ లాబొరేటరీల యందు నీటి శాంపిల్ పరీక్షలు నిర్వహించి నివేదికలు తీసుకోవాలంటూ సూచించారు. మున్సిపల్ డీఈ సుధాకర్ నాయక్, ఏఈ క్రిష్ణారెడ్డి, మున్సిపల్ ఆర్‌ఓ మల్లికార్జున, ఆహారభద్రతా సిబ్బంది సీతారామయ్య, అన్ని వార్డుల ఇంజనీరింగ్ కార్యదర్శులు, ఆర్‌ఓ ప్లాంట్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రమాదాల సమయంలో సమయస్ఫూర్తి ముఖ్యం


ప్రభుత్వ ఆస్పత్రిలో ఆస్పత్రి సిబ్బందికి కరపత్రాలను అందిజేస్తున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది

రాయచోటి టౌన్ : ఏవైనా అనుకొని సందర్భాలలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆపద నుంచి సురక్షితంగా బయటపడే ఆలోచన చేయాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ అనిల్ కుమార్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రాయచోటి పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులలో డెమో (ప్రదర్శన) నిర్వహించారు. అగ్నిప్రమాదాలు ఎక్కువగా వేసవి కాలంలోనే సంభవిస్తాయని తెలిపారు. అయితే ప్రభుత్వ ఆస్పత్రి, ప్రైవేట్ ఆస్పత్రులలో, ప్రైవేట్ సంస్థలలో అనుకోని సందర్భాలలో అన్ని వేళల్లో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అనంతరం రాయచోటి ఫైర్ స్టేషన్ అధికారి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 9963737253, 08561251099కు నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం ఇళ్లలో గ్యాస్ సిలిండర్ ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనే విషయాలు తెలియచేసి కరపత్రాలను ప్రజలకు, సిబ్బందికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బందితో పాటు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీజీఎల్ఐ సమస్యలు పరిష్కరించండి

యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు


ఏపీ జీఎల్ఐ సహాయ సంచాలకులకు వినతిపత్రమిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కడప ఎడ్యుకేషన్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాల్లో మినహాయింపు ద్వారా ఆంధ్ర ప్రదేశ్ జీవిత భీమా సంస్థకు(ఏపీజీఎల్ఐ) జమ చేస్తున్న సొమ్ము విషయంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు కోరారు. కడప జిల్లా ప్రభుత్వ భీమా సహాయ సంచాలకులు ఇదిరాదేవిని తమ కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతి నెలా జీతం నుంచి భీమా సొమ్ము మినహాయిస్తున్నప్పటికీ వాటిని జమ చేయడంలో అధికారుల నిర్లక్ష్యంతో మిస్సింగ్ క్రెడిట్స్ ఏర్పడ్డాయన్నారు. గతంలోని రికార్డులు అందుబాటులో లేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. భీమా కార్యాలయం వారే ట్రెజరీల ద్వారా తెప్పించుకుని మిస్సింగ్ క్రెడిట్స్‌ను జమ చేయాలని తెలిపారు. ఏపీజీఎల్ఐ బాండ్లలో నామినీ పేర్లు లేవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సివి.రమణ, ఏజాస్, పలు మండలాల నాయకులు పాల్గొన్నారు.

చెడ్డీ గ్యాంగ్‌పై అప్రమత్తంగా ఉండాలి

సిద్దవటం : చెడ్డీ గ్యాంగ్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చెడ్డి గ్యాంగ్ కడపలో దిగారని సమాచారం ఉందన్నారు. ప్రజలు మీ బంగారు, నగదును జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఊరి బయట గృహాలు ఉన్నవారు జాగ్రతగా ఉండాలన్నారు. చెడ్డీ గ్యాంగ్‌కు సంబంధించిన సీపీ ఫుటేజ్‌లను జిల్లా పోలీసులు విడుదల చేశారని ఆయన తెలిపారు.

నేడు నియోజకవర్గస్థాయి వైఎస్సార్‌సీపీ సమావేశం

రాజంపేట : రాజంపేట పట్టణం బైపాస్‌లోని కళాంజలి గార్డెన్స్‌లో శనివారం రాజంపేట నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి సోదరుడు నియోజకవర్గ నేత ఆకేపాటి అనిల్‌రెడ్డి శుక్రవారం ఇక్కడి విలేకర్లకు తెలిపారు. ఈ సమావేశానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి , ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. ఎన్నిలకలో వైఎస్సార్‌సీపీ గెలుపుపై దిశానిర్దేశం చేయనున్నారన్నారు. సమావేశం మధ్యాహ్నం 2.30గంటలకు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని రాజంపేట, రాజంపేటరూరల్, నందలూరు, వీరబల్లి,సుండుపల్లె,సిద్దవటం,ఒంటిమిట్ట మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వితరణ

పెనగలూరు (ఓబులవారిపల్లె): మండల కేంద్రమైన పెనగలూరు గ్రామంలో ఉన్న పురాతన కాలం నాటి కామాక్షి సమేత నయనాదేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ఎస్‌బీఐ బ్యాంక్ మాజీ మేనేజర్ శ్యామ్ సుందర్ లక్ష రూపాయలు నగదును అందజేసినట్లు గ్రామ పురోహితుడు చెంచు సుబ్బనరసయ్య స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ శ్యాంసుందర్ పెనగలూరు స్టేట్ బ్యాంక్‌లో పనిచేస్తున్నప్పుడు స్వామివారికి మొక్కులు ఉన్నట్లు తెలిపారు. ఈ నిధులను ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తామని వివరించారు.

మహిళలకు శిక్షణ

కడప వైఎస్ఆర్ సర్కిల్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీజీబీ రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. నగరం లోని సంజీవ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ శిక్షణ సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ముద్ర రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా ఆకేపాటి జన్మదిన వేడుకలు


కేక్‌ను కట్ చేస్తున్న ఆకేపాటి అమరనాథరెడ్డి

సిద్దవటం : మండలంలోని మాధవరం 1,2,3 వార్డుల గ్రామంలో శుక్రవారం జెడ్పీ చైర్మన్, రాజంపేట వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలను సిద్దవటం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తనయుడు ఆకేపాటి సాయి భరత్‌రెడ్డి కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీకాంత్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, కె.వి. సుబ్బయ్య, మండల సేవాదళ్ కన్వీనర్ క్రిష్ణచైతన్య పాల్గొన్నారు.

నందలూరు (రాజంపేట): రాజంపేట వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం నాగిరెడ్డిపల్లి గ్రామంలో జరిగాయి జెడ్పీటీసీ గడికోట వెంకటసుబ్బారెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, ఆనాల మధు యాదవ్, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఇబ్బు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను ఏర్పాటు చేశారు. కేక్‌ను ఆకేపాటి అమరనాథరెడ్డి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం గుండు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకేపాటి అమరనాథ రెడ్డి జన్మదినం సందర్భంగా అమ్మవారికి 101 టెంకాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో భూమన శివశంకర్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గొబ్బిళ్ల త్రినాథ్, అరిగెల సామిత్రి, హస్తవరం సుబ్బారెడ్డి, పల్లె మాధవి, అరిగె మణి, అరిగె హరిబాబు, సిద్దవరం గోపిరెడ్డి, మధురాజు, మాభాష, చుక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తాం

డీఎస్పీ మహబూబ్ బాషా

లక్కిరెడ్డిపల్లి : సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద అల్లర్లు సృష్టిస్తే రౌడీ షీటర్‌గా కేసు నమోదు చేస్తామని రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా హెచ్చరించారు. శుక్రవారం రాత్రి లక్కిరెడ్డిపల్లి, పాలెం గొల్లపల్లి, కస్తూరిరాజుగారిపల్లె గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంత వాతావరణంగా జరుపుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు ప్రజలు సహకరించాలని, ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారనైనా ఉపేక్షించేది లేదన్నారు. పోలింగ్ జరిగే రోజు ఎక్కడైనా డిన్నర్లు, మద్యం విక్రయాలు, డబ్బులు పంపకాలు, గుంపులుగా కనిపిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. టీ బంకులు, బస్టాండ్, ఇతర ప్రాంతాలలో గుంపులుగా ఉన్నా చర్యలు తప్పవన్నారు. పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు అమర్చుతామని, ప్రతి విషయం అందులో రికార్డు అవుతుందని, పోలింగ్ కేంద్రానికి రెండు వందల మీటర్ల దూరంలో గుంపులుగా ఉండకూడదన్నారు. ఎన్నికల్లో నమోదు అయిన కేసులు జీవితాంతం ఉంటాయని, ఎన్నికలు జరిగే సమయంలో కేసు ఉన్న వ్యక్తిని అరెస్టు చేస్తారని వారు తెలిపారు. సీఐ జీవన్ గంగనాథ్ బాబు, ఎస్ఐ విష్ణువర్దన్, హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్, గోపీ నాయక్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మిషావలి దర్గా ఉరుసు ప్రారంభం

లక్కిరెడ్డిపల్లి: మండలంలోని దిన్నెపాడు గ్రామంలో శుక్రవారం మిషావలి దర్గా ఉరుసు మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉరుసు మహోత్సవంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడికోట ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ వలిసాబ్, ఉప సర్పంచ్ రఫీ, శంకర్ నాయుడు, రెడ్డి శేఖర్, హబీబ్ ఖాన్, మిరవలి, రాజిన్నీ, మున్నా, నవాజ్, దర్బార్ వల్లి, భైరవ, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాభిరాముడికి పుష్పాభిషేకం

కడప కల్చరల్ : ఉగాది వసంత నవరాత్రి వేడుకల్లో భాగంగా చివరిరోజు శుక్రవారం పట్టాభిరాముడికి వైభవంగా పుష్పాభిషేకం నిర్వహించారు. కడప హౌసింగ్‌బోర్డు కాలనీలోని కోదండ రామాలయంలో వేదికను అలంకరించారు. ఆలయ ధర్మకర్త డి.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సీతాలక్ష్మణ సమేత పట్టాభి రాముడికి వేద పండితుల మంత్రోచ్ఛారణ, మహిళా భక్తుల భక్తిగీతాలాపన మధ్య గురువారం పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం సింహాసనంపై నవనవోన్మేషంగా కొలువుదీర్చిన దేవతా మూర్తులకు భక్తులు జేజేలు పలికారు.